## క్లుప్తంగా

### పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



మాట్లాడుతున్న ఎంఈవో ఆంజనేయులు

ఎమ్మిగనూరురూరల్: పాఠశాలల అభివృద్ధి ప్రణాళికలో ప్రధానోపాధ్యాయులతో పాటు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంఈవోలు ఆంజనేయులు, మధుసూదన్‌రావు పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనలో స్కూల్ డెవలప్‌మెంట్, కాంప్లెక్స్ ప్లాన్స్‌పై ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పాఠశాల అభివృద్ధికి హెచ్‌ఎంలు ప్రణాళిక పక్కాగా ఇవ్వాలని, ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

### ఖాతాదారులకు మెరుగైన సేవలు



మాట్లాడుతున్న చైర్మన్ యూకే రాజశేఖర్

ఎమ్మిగనూరుటౌన్: టౌన్ బ్యాంక్ పరిధిలోని ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తున్నామని స్థానిక టౌన్ బ్యాంక్ చైర్మన్ యూకే రాజశేఖర్ అన్నారు. సహకార వారోత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని టౌన్‌బ్యాంక్ ఆవరణలో సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ బ్యాంక్ అభివృద్ధి పాలకవర్గంతో పాటు సిబ్బంది సమిష్టితో కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ సీఈఓ గంగాధర్, డైరెక్టర్లు సయ్యద్‌చాంద్, మహానందయ్య, తట్టె బుడ్డప్ప, వడ్డె రంగన్న, రజాక్, పల్లవి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### సౌత్‌జోన్ కబడ్డీ పోటీలకు ఎంపిక



కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థినులతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ఎమ్మిగనూరుటౌన్: సౌత్‌జోన్ కబడ్డీ పోటీలకు స్థానిక ఎస్‌ఎంఎల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీఏ మూడో సంవత్సరం విద్యార్థినులు ఎం.లక్ష్మికుమారి, డి.నస్రీన్ ఎంపికయ్యారు. రాయలసీమ యూనివర్సిటీ పరిధిలోని 54 డిగ్రీ కళాశాలల మధ్య జరిగిన కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన చూపి సౌత్‌జోన్ పోటీలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ మహబుబ్‌బాషా శనివారం తెలిపారు. సౌత్‌జోన్ పరిధిలోని తమిళనాడు రాష్ట్రంలోని అలగప్ప యూనివర్సిటీ కరైకుడిలో జరిగే పోటీల్లో తమ కళాశాల విద్యార్థినులు రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. విద్యార్థినులను ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు అభినందించారు.

### బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

నందవరం: బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత అని, అందుకు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీఓ దశరథ రామయ్య పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో బాల్య వివాహాల నిర్మూలన, ఆడుకుందాం ఆంధ్ర, కమ్యూనిటీ సోక్ ఫిట్స్‌లపై, అభివృద్ధి పనులపై ఎంపీడీఓ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పల్లెల్లో బాల్య వివాహాల నిర్మూలనపై తల్లిదండ్రులకు, గ్రామస్తులకు అవగాహన కల్పించాలన్నారు. ఆడుకుందాం ఆంధ్ర కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

### ఐటీఐలో షార్ట్‌టర్మ్ కోర్సులు

ఆలూరు రూరల్: ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఉచిత షార్ట్‌టర్మ్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్న ఆలూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ సూరప్ప శనివారం ఓ ప్రకటనలో వెల్లడించారు. కోర్సు కాలపరిమితి 3 నెలల ఉంటుందని, రోజుకు నాలుగు గంటల పాటు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. 18 ఏళ్ల నిండిన యువతీయువకులు ఈ కోర్సుకు అర్హులని, ఆసక్తిగల వారు పదో తరగతి మార్కులిస్టు, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌పుస్తకం మూడు పాస్‌పోస్టు సైజ్ ఫోటోలు తీసుకురావాలన్నారు. వివరాలకు ఫోన్ 63020 95090, 9949581102 నంబర్లకు కాల్ చేయాలన్నారు.

### ఫొటో స్టూడియోలో చోరీ

ఆలూరు రూరల్: పట్టణంలోని సీఎస్ఐ చర్చి కాంప్లెక్స్‌లో ఉన్న ఆర్‌కే స్టూడియోలో శనివారం తెల్లవారు జామున చోరీ జరిగింది. స్టూడియోలో ఉన్న రూ.42 వేలు విలువైన కెమెరా, హార్డ్ డిస్కులతో పాటు రూ.30 వేల నగదు దొంగలు ఎత్తికెళ్లారని బాధితుడు రాము చెప్పాడు. అర్ధరాత్రి షెట్టర్ తొలగించి దుకాణంలోకి చొరబడ్డారని.. అలాగే సీసీ కెమెరా హార్డ్ డిస్క్‌ను తీసుకెళ్లారని తెలిపాడు. ఉదయం షాపు తెరడానికి రాగా షెట్టర్ తొలగించ డం గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశానన్నాడు. దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# ‘సామాజిక’ విజయం

- సామాజిక సాధికార యాత్రకు వేలాదిగా తరలివచ్చిన ప్రజలు
- కిటకిటలాడిన పత్తికొండ
- వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం



సామాజిక సాధికారత బస్సు యాత్ర ర్యాలీ

పత్తికొండటౌన్: పత్తికొండలో శనివారం జరిగిన వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార యాత్ర బహిరంగ సభకు నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి వేలాది మంది తరలిరావడంతో విజయవంతం అయ్యింది. తుగ్గలి, క్రిష్ణగిరి,వెల్దుర్తి మండలాల నుంచి పెద్ద ఎత్తున వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు. వేలాదిగా ప్రజలు తరలిరావడంతో పత్తికొండ పట్టణం కిటకిటలాడింది.

**హాజరైన ప్రజాప్రతినిధులు, నాయకులు**

వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బీవై రామయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగడు, బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు సోమశేఖర్, ఎస్‌టీసెల్ జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌నాయక్, మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, మార్కెట్‌కమిటీ చైర్మన్ పక్కీరప్ప, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గుంతాదేవి, ఇరిగేషన్ రాష్ట్ర డైరెక్టరు ఆర్.వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ సభ్యులు కేశ సుభాషిణి, ఉరుకుందమ్మ, మురళీధర్‌రెడ్డి, పులికొండనాయక్, ఎంపీపీలు నారాయణదాసు, వెంకట్రామిరెడ్డి, పార్టీ నాయకులు లలితా రామచంద్ర, బనగాని శ్రీనివాసులు, శభాష్‌పురం హనుమంతు, జిట్టానాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

**భారీగా తరలిన వైఎస్సార్‌సీపీ నాయకులు**

కృష్ణగిరి: పత్తికొండలో శనివారం జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్రలో పాల్గొనేందుకు కృష్ణగిరి, వెల్దుర్తి మండలాల నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. కృష్ణగిరి ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకట్రామిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కేశ సుభాషిణి, మండల కన్వీనర్ ఆర్‌బీ వెంకట్రాముడు, వెల్దుర్తి సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జ్ సమీర్‌కుమార్ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో రెండు మండలాల నాయకులు, కార్యకర్తలు, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ శ్రేణులు ఉదయాన్నే వాహనాలలో బయలుదేరారు.

**భారీ ర్యాలీ..**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సామాజిక సాధికార యాత్ర రెండో విడతలో భాగంగా కర్నూలు జిల్లాలోని పత్తికొండ నియోజకవర్గానికి విచ్చేసిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల బృందానికి స్థానికంగా ఘనస్వాగతం లభించింది. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహం వద్ద నుంచి చక్రాళ్లరోడ్డు సుంకంగేటు, తేరుబజారు, ఉప్పరకట్ట, పోస్టాఫీసు, ఎంపీడీఓ కార్యాలయాల మీదుగా ర్యాలీ సాగింది.



వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రులు అంజాద్ బాషా, ఆదిమూలపు సురేష్, ఎంపీ సంజీవ్‌కుమార్

బహిరంగసభ జరిగే గుత్తి టర్నింగ్ సర్కిల్ వేలాది మంది జనంతో కిక్కిరిసి పోయింది. అణగారిన సామాజిక వర్గాలకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు చేసిన ప్రసంగాలకు జనం నుంచి మంచి స్పందన లభించింది. నాయకులు చేసిన ప్రసంగాలు ప్రజలను ఉత్తేజపరచడంతో పాటు, వారికి రాజకీయ చైతన్యం కలిగేలా స్ఫూర్తి కలిగించాయి. సామాజిక సాధికారయాత్ర సభ విజయవంతం కావడంతో వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపింది.



పట్టణంలో నిర్వహిస్తున్న భారీ ర్యాలీ

**ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు**

- మంత్రుల ర్యాలీ ముందు గిరిజన గ్రామాలకు చెందిన లంబాడా మహిళలు సంప్రదాయ దుస్తుల్లో నృత్యాలతో ఆకట్టుకున్నారు.
- బీరప్పడోలు వాయిద్యాలు, గొరవయ్యల సంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.
- చెక్కభజన బృందాల కోలాటం కార్యకర్తల్లో ఉత్తేజం కలిగించింది.
- బహిరంగ సభా వేదిక వద్ద రేలారే గోపాల్ బృందం పాటల కచేరి సభికులను ఆకట్టుకుంది.
- సభా వేదిక నుంచి గుత్తిరోడ్డు వైపు, కర్నూలు రోడ్డు వైపు రోడ్డుకు ఇరువైపులా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి చిత్రపటాలతో మంత్రుల బృందానికి స్వాగతం పలుకుతూ భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.



బహిరంగ సభ వద్ద లంబాడీల నృత్యాలు

### సామాజిక బస్సు యాత్రకు భారీగా తరలిన జనం

తుగ్గలి : పత్తికొండ పట్టణంలో శనివారం నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్రకు మండలం నుంచి పెద్ద ఎత్తున జనం తరలి వెళ్లారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున వాహనాల్లో వెళ్లి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీదేవిపై ఉన్న తమ అభిమానాన్ని చాటుకున్నారు. బస్సుయాత్రను విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు వైఎస్సార్‌సీపీ, సచివాలయ మండల అధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్, హనుమంతు, నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

మద్దికెర : పత్తికొండలో జరిగే సామాజిక సాధికారత యాత్రకు మండలం నుంచి వైఎస్సార్సీపీ శ్రేణులు, అభిమానులు భారీగా తరలివెళ్లారు. జెడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, ఐడీసీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, సర్పంచులు, సచివాలయ కన్వీనర్ తాలూరి వెంకటేశ్వరరెడ్డి, నాయకులు రామాంజులు,మంజునాథ్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు తదితరులు వాహనాల్లో సభకు బయలుదేరారు.

### క్షయ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ

ఆలూరు రూరల్: క్షయ వ్యాధి నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఆలూరు సీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ తెలిపారు. శనివారం స్థానిక పీహెచ్‌సీలో ఆలూరు టీబీ నిర్మూలన అధికారి గోపాల్ ఆధ్వర్యంలో పవర్ గ్రిడ్ సంస్థ వారి సౌజన్యంతో న్యూట్రిషియన్ కిట్‌లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. రెండు నుంచి మూడు వారాల పాటు దగ్గుతూ బాధపడుతున్న వారు టీబీ పరీక్షలు చేయించుకోవాలన్నారు.

### అంత్యక్రియలకు ఆర్థిక సాయం

చిప్పగిరి: మండలం కేంద్రమైన చిప్పగిరికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు గురు నారాయణ అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ విరుపాక్షి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, అంత్యక్రియల నిమిత్తం రూ 10,000 ఆర్థిక సాయం అందించారు. ఎల్లప్పుడూ కార్యకర్తలకు తోడుగా ఉంటానన్నారు.

## టీబీ డ్యాంలో రోజు రోజుకు తగ్గుతున్న నీటిమట్టం

హొళగుంద: ఉమ్మడి జలాశయం కర్ణాటక రాష్ట్రం హొస్పేట్ వద్ద నిర్మించిన తుంగభద్ర జలాశయంలో నీటి నిల్వ రోజు రోజుకు తగ్గుతోంది. ఈ ఏడాది నెలల తరబడి నీటి చేరిక (ఇన్‌ఫ్లో) లేకపోవడంతో వేగంగా నీటి మట్టం తగ్గుముఖం పడుతోంది. శనివారం 105.788 టీఎంసీల పూర్తి సామర్థ్యానికి గాను కేవలం 22 టీఎంసీలు మాత్రమే నిరు నిల్వ ఉండి ఇన్‌ఫ్లో 316 క్యూసెక్కులుంది. దీంతో తుంగభద్ర దిగువ కాలువ (ఎల్లెల్సీ)కు ఈ నెలాఖరు వరకు మాత్రమే నీరు వదలనున్నారు. టీబీ డ్యాంలో గతేడాది ఇదే సమయానికి 98 టీఎంసీల నీరు ఉండి 3,857 క్యూసెక్కుల ఇన్‌ఫ్లోతో 1,633 అడుగులకు గాను 1,631 అడుగల వద నీరు నిల్వ ఉండేది. ఎల్లెల్సీ ఆంధ్రలో 250 కి.మీ వద్ద 675 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది.

## కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం

ఆలూరు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హాయంలో కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందయాని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రకు కులమతాలకు అతీతంగా వేలామంది తరలివస్తున్నారన్నారు. ముందు చూపుతోనే సీఎం కులం, మతం చూడకుండానే అర్హత ఉన్న వారందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేసి అందరి మనస్సులో స్థానం సంపాదించుకున్నారని చెప్పారు. గతంలో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నవారు నేడు ఆర్థికాభివృద్ధి సాధించారన్నారు. రాష్ట్రం సమగ్రాభివృద్ధి జరగాలంటే అందుకు సీఎం వైఎస్ జగన్ ద్వారానే సాధ్యమవుతుందనన్నారు.



పరదేశప్పతాత ఉత్సవాల కరపత్రాలను విడుదల చేసిన మంత్రి గుమ్మనూరు జయరాం

**13 నుంచి పరదేశప్పతాత ఆరాధనోత్సవాలు**

ఆస్పరి మండలం వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పెద్దయ్య సమక్షంలో అట్టెకల్లు గ్రామంలో కొలువుదీరిన శ్రీ పరదేశప్ప తాతా 13వ, ఆరాధ ఉత్సవాల కరపత్రాలను మంత్రి విడుదల చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కో-ఆర్డినేటర్ నారాయణస్వామి, ఆస్పరి సహకారపతి సంఘం అధ్యక్షుడు గోవర్ధన్, సీఈఓ అశోక్, వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి రాంభీమ్ నాయుడు, శివమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**వలంటీర్ పోస్టు దరఖాస్తులకు రేపు ఆఖరు**

వెల్దుర్తి(కృష్ణగిరి): వెల్దుర్తి మండలంలో ఖాళీగా ఉన్న వలంటీర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 20 ఆఖరు అని ఎంపీడీఓ శ్రీనివాసరావ్ శనివారం తెలిపారు. వెల్దుర్తి పట్టణంలో ఓ స్థానం బీసీ ఈ జనరల్, లక్ష్మీనగరంలో రెండు స్థానాలు బీసీ జనరల్, ఎస్టీ మహిళకు, ఎస్ బోయనపల్లెలో ఒక స్థానానికి బీసీ జనరల్‌కు కేటాయించినట్లు తెలిపారు. 18 నుంచి 35 ఏళ్లలోపు 10వ తరగతి పూర్తి చేసుకున్న స్థానికులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

**రైతు సంఘం మండలాధ్యక్షుడిగా సలాంసాబ్**

హొళగుంద: ఏపీ రైతు సంఘం హొళగుంద మండల అధ్యక్షుడిగా సలాం సాబ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సీపీఐ మండల కార్యదర్శి పెద్యాట మారెప్ప తెలిపారు. శనివారం ఆస్పరిలో జరిగిన ఏపీ రైతు సంఘం తాలూకా 10వ మహాసభల్లో సంఘం జిల్లా కార్యదర్శి జగన్నాథం, లక్ష్మికాంత్‌రెడ్డిల ఆధ్వర్యంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వెల్లడించారు. ఉపాధ్యక్షుడిగా వెంకన్న, కార్యదర్శులుగా కృష్ణయ్య, సహాయ కార్యదర్శులుగా నూర్‌బాషా, యూసూఫ్ తదితరులు ఎంపికయ్యారన్నారు.

**అడిగిన వారందరికీ ఉపాధి పనులు**

ఎమ్మిగనూరురూరల్: అడిగిన కూలీలందరికీ ఉపాధి పనులు కల్పిస్తామని ఏపీవో విజయమోహన్ పేర్కొన్నారు. శనివారం మండలంలో 1,638 మంది కూలీలు ఉపాధి పనులకు వచ్చారు. ఈసందర్భంగా ఏపీవో విజయమోహన్ మాట్లాడుతూ సోమవారం నుంచి కూలీల సంఖ్య పెంచుతామని, వలసలు వెళ్లొద్దని కూలీలకు సూచించారు.

**క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం**

ఆలూరు రూరల్: క్రీడలతో విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి తగ్గుతుందని మొలగవల్లి జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం వెంకటేశ్వర్లు అన్నారు. 56వ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని మండలంలోని మొలగవల్లి జెడ్పీ పాఠశాల, ఆలూరులోని ప్రభుత్వ బాలుర-1 పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఆలూరు, మొలగవల్లి లైబ్రేరియన్‌లు వెంకటేష్, భాస్కర్ ఉన్నారు.

**పోస్టర్ల విడుదల**

దేవనకొండ: కృష్ణాజలాల పునఃపంపిణీపై గెజిట్ నోటిఫికేషన్ రద్దు, కరువు సహాయక చర్యలు, ఏపీ భవిత కోసం ఈనెల 20, 21వ తేదీల్లో విజయవాడలో జరిగే 30 గంటల నిరసన దీక్ష పోస్టర్లను సీపీఐ కార్యాలయంలో సీపీఐ నాయకులు ఆవిష్కరించారు. మండల కార్యదర్శి నరసారావు, నాయకులు ప్రసాద్, రామాంజనేయులు, సుల్తాన్, రవి, బాషా తదితరులు పాల్గొన్నారు.

**వ్యాసరచన పోటీలు**

వెల్దుర్తి(కృష్ణగిరి): గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం వెల్దుర్తి గ్రంథాలయంలో స్వతంత్ర్య ఉద్యమంలో ఆంధ్రుల పాత్ర, పర్యావరణ పరిరక్షణ అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారిణి కవితాబాయ్ ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు ఈనెల 20న ముగింపు ఉత్సవాల్లో బహుమతుల ప్రదానం ఉంటుందని కవితాబాయ్ తెలిపారు.

**ప్రధాని మోదీ ఫొటో పెట్టాలి**

హొళగుంద: రాష్ట్ర ప్రభుత్వం పేదలకు బియ్యం పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసిన వాహనాలపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫొటో వేయాలని బీజేపీ, బీజేవైఎం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం బీజేపీ, బీజేవైఎం మండలాధ్యక్షులు కేఎస్ ప్రసాద్, బసవరాజు, సీనియర్ నాయకులు చిదానంద, జక్కునాచారి, మహేశ్, జాంటీ వీరేశ్, ఉలిగన్న, బెనకప్ప, రమాంజినిరెడ్డి తదితరులు హొళగుందలో తహసీల్దారు హుసేన్‌సాహెబ్‌కు వినతి పత్రం అందజేశారు.

**డిప్యూటీ సీఎంకు వినతి**

పత్తికొండ రూరల్ : సామాజిక సాధికార యాత్రలో భాగంగా శనివారం పత్తికొండకు విచ్చేసిన మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం అంజద్ బాషాకు పత్తికొండ మండల మాజీ కోఆప్షన్ మెంబర్ ఇబ్రహీం వినతిపత్రం అందజేశారు. పత్తికొండలో నిర్మిస్తున్న మక్కా మజీద్‌కు నిధులు మంజూరు చేయాలని విన్నవించారు.

**గ్యాస్ సిలిండర్ లీకై మహిళకు గాయాలు**

ఆలూరు రూరల్: గ్యాస్ సిలిండర్ లీకై మహిళకు తీవ్రమైన కాలిన గాయాలయ్యాయి. మండలంలోని కురువల్లి గ్రామానికి చెందిన సురేష్ భార్య లక్ష్మి శనివారం సాయంత్రం వంట చేస్తుండగా సిలిండర్ లీకై చీరకు మంటలు అంటుకుని తీవ్రంగా గాయపడింది. బంధువులు ఆలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా.. డాక్టర్లు ప్రథమ చికిత్స అందించారు. 80 శాతం కాలిన కాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం అంబులెన్స్‌లో బళ్లారి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. భర్త సురేష్, భార్య లక్ష్మి వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు సంతానం.

## జగనన్న పాలనలో అన్ని వర్గాల సంక్షేమం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి



హాజరైన న్యాయవాదులు, డాక్టర్లు, మేధావులు

- న్యాయవాదులు, వైద్యులు, రిటైర్డు ఉద్యోగులతో మంత్రుల సమావేశం

పత్తికొండటౌన్: సామాజిక సాధికారయాత్రలో భాగంగా శనివారం పత్తికొండకు విచ్చేసిన మంత్రుల బృందం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహం ఆవరణలో వివిధ వర్గాలకు చెందిన మేధావులతో ప్రత్యేకంగా సమావేశమై, ప్రభుత్వ పరిపాలనపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్, కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్‌కుమార్, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, మాజీ ఎంపీ బుట్టారేణుక, ఎమ్మెల్సీలు డాక్టర్ మధుసూదన్, రామసుబ్బారెడ్డి, కర్నూలు మేయర్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బీవై రామయ్య, లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ రుద్రగౌడ్ తదితరులు పత్తికొండకు చెందిన న్యాయవాదులు, వైద్యులు, రిటైర్డు ప్రభుత్వ ఉద్యోగులతో సమావేశం అయ్యారు.

**న్యాయవాదుల సంక్షేమానికి రూ.100 కోట్లు**

న్యాయవాదులు ఎల్లారెడ్డి, మహేశ్, శ్రీనివాసరెడ్డి, కబీర్‌దాసు, నెట్టేకల్లు, మధు మాట్లాడుతూ అన్నివర్గాల సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. లా నేస్తం పథకం ద్వారా జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.5వేలు చొప్పున ఇస్తున్నారన్నారు. న్యాయవాదుల సంక్షేమం కోసం రూ.100 కోట్లు ప్రకటించిన ఘనత సీఎంకు దక్కిందన్నారు.

**వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు**

ప్రభుత్వ వైద్యాధికారులు కల్పన, ఆదినాగేశ్, వెంకటేశ్వర్లు, అరుణ్, ఇర్ఫాన్, నాగాంబిక, పరిమళ, సుస్మిత, కార్తీక్, అమర్‌నాథ్, మన్సూర్, హరిశ్చంద్ర మాట్లాడుతూ వైద్యరంగంలో ఈ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందన్నారు. పెద్ద ఎత్తున ఖాళీలను భర్తీ చేయడమే కాకుండా, బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించి ప్రభుత్వాసుపత్రులలో కావాల్సిన మందులు సరఫరా చేస్తున్నారన్నారు. గతంలో పత్తికొండ ప్రభుత్వాసుపత్రికి ఏడాదికి 40వేలమంది పేషెంట్లు వచ్చేవారని, ఇపుడు ఆ సంఖ్య 70వేలు దాటిందన్నారు. స్టెమ్ ప్రోగ్రాం ద్వారా ప్రతి సీహెచ్‌సీలో ఒక ఈసీజీ మిషన్ ఏర్పాటు చేశారని, అత్యవసర పరిస్థితులలో వచ్చే గుండె జబ్బుల వారి కోసం రూ.40వేలు విలువ చేసే ఇంజక్షన్ ఉచితంగా ఇచ్చే ఏర్పాటు చేశారని చెప్పారు.

**పెన్షనర్ల సంక్షేమానికి చర్యలు**

ప్రభుత్వ పెన్షనర్ల సంఘం నాయకులు టీఎండీ హుసేన్, జయరాములు, వైకుంఠం ప్రతాప్, హనుమంతప్ప, ఉచ్చీరప్ప, చెన్నారెడ్డి, ఇస్మాయిల్, చిదానందం,బ్రహ్మయ్య మాట్లాడుతూ పెన్షనర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందన్నారు. ఈహెచ్‌ఎస్ స్కీం ద్వారా అన్ని కార్పొరేట్ ఆస్పత్రులలో ఉచిత వైద్యం అందిస్తున్నారన్నారు. మెడికల్ రీఎంబర్స్‌మెంట్ సక్రమంగా ఇస్తున్నారన్నారు. ప్రభుత్వం సీపీఎస్ రద్దు చేసి, జీపీఎస్ ప్రవేశపెట్టిందని చెప్పారు. ఇది ఉద్యోగులకు మేలు చేస్తుందని, దీనిపై పూర్తి అవగాహన కలిగించాలని కోరారు. 12వ పీఆర్‌సీ వల్ల ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### రైతులను ఆదుకోవాలి

ఆస్పరి: ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితుల వల్ల నష్టపోయిన రైతులందరినీ ఆర్థికంగా ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి జగన్నాథం ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆస్పరి సమీపంలోని రామతీర్థంలో రైతు సంఘం తాలూకా అధ్యక్షుడు నాగేంద్రయ్య అధ్యక్షతన రైతు సంఘం తాలూకా 10వ మహా సభలు నిర్వహించారు. జగన్నాథం, ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ కరువు మండలాల్లో ఎకరాకు రూ.50 వేలు పంట నష్టపరిహారం ఇవ్వాలని, బ్యాంకుల్లో తీసుకున్న పంట రుణాలను రద్దు చేయాలని కోరా రు. అనంతరం ఆలూరు తాలూకా రైతు సంఘం నూతన అధ్యక్షుడిగా హోతూరప్ప, కార్యదర్శిగా నాగేంద్రయ్య, మండల రైతు సంఘం గౌరవాధ్య క్షులుగా అంజినయ్య, అధ్యక్షులుగా బడేసాహెబ్, కార్యదర్శిగా రంగన్న కార్యక్రమలో రైతు సంఘం నాయకులు విరుపాక్షి, తిమ్మయ్య, భూపేష్, క్రిష్ణమూర్తి, రామాంజిని తదితరులు పాల్గొన్నారు.

### పప్పుశనగ పంటను కాపాడుకోవాలి

మద్దికెర : రబీ సీజన్‌లో సాగు చేసిన పప్పు శనగ పంటలను వడల తెగులు ఆశిస్తోందని, జాగ్రత్తలు పాటించి కాపాడుకోవాలని ఏఓ రవి సూచించారు. శనివారం మండల కేంద్రం మద్దికెర పరిసరాలలో సాగు చేసిన పప్పుశనగ పంటలను ఏఓ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వడలు తెగులు సోకితే మొక్కలు పసుపుపచ్చగామారి ఎండిపోయి వడలిపోతాయన్నారు. నివారణకు కుప్రోఫిక్స్ 2 ఎంఎల్ లీటరు నీటిలో కలిపి మొక్కల మొదలు తడిచే విధంగా పిచికారీ చేయాలని సూచించారు.

### విద్యార్థులకు బహుమతులు

దేవనకొండ: దేవనకొండలోని ఎఫ్ఆర్ హైస్కూల్లో గ్రంథాలయ వారోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ పాఠశాలలోని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. హెచ్‌ఎం బి.ఉచ్చీరప్ప, కరస్పాండెంట్ పి.రఘునాథ్, దేవనకొండ లైబ్రేరియన్ వెంకటరమణ, ఉపాధ్యాయులు వీరప్రకాష్, రంగస్వామి, పాండురంగడు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక

వెల్దుర్తి(కృష్ణగిరి): వెల్దుర్తి మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామం టీడీపీకి చెందిన బీసీలు(మంగళి, తెలుగు సామాజిక వర్గాలు) శనివారం పత్తికొండలో ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు సింగసాయి చెన్న కేశవులు, వెల్దుర్తి శేఖర్ ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన తెలుగు దళవాయి అడవిరాముడు, మంగళి వెంకటేశ్, రవి, తిరుమల్, మహేశ్, రామ్ గోపాల్, పురుషోత్తం, పెద్ద పుల్లయ్య, బాలు, వీరాంజనేయ, రవి కుమార్ తదితరులు పత్తికొండలో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్రలో పాల్గొని ఎమ్మెల్యే సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, అందులో బీసీలకు ఇస్తున్న ప్రాధాన్యత అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ప్రజల సమస్యల పరిష్కారానికి, తమ గ్రామాభివృద్ధికి చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి తమ వంతు పాత్ర పోషిస్తామన్నారు.



గోవర్ధనగిరికి చెందిన యువకులకు వైఎస్సార్‌సీపీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

### బోధనలో నాణ్యత పెంచాలి

కృష్ణగిరి: బాలికలకు నాణ్యమైన విద్య సాధ్యమయ్యేలా, అందుబాటులో ఉండేలా చేయడమే కస్తూర్బా విద్యాలయాల (కేజీబీవీ) లక్ష్యమని, అందుకు తగ్గ బోధన అందించాలని సమగ్ర శిక్షా అభియాన్ జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వేణుగోపాల్ ఉపాధ్యాయినులను ఆదేశించారు. శనివారం ఆయన స్థానిక కేజీబీవీ పాఠశాలను జీసీడీఓ సునీత, ఐటీ కోఆర్డినేటర్ సాయితో కలిసి తనిఖీ చేశారు. బాలికలకు అందుతున్న భోజన మెనూ, సౌకర్యాలను పరిశీలించారు. డిజిటల్ విద్యాబోధనను తరగతుల వారీగా పరిశీలిస్తూ, ఐఎఫ్‌పీల ద్వారా అర్థమయ్యేరీతిలో బోధన కొనసాగించాలన్నారు. ఉపాధ్యాయినులతో సమావేశమై బాలికలలో విద్యా ప్రమాణాలు పెంచాలని, అందుకు తగ్గ ప్రణాళికతో సాగాలని సూచించారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న నాడునేడు పనులను పరిశీలించి తర్వగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో విద్యాలయం ఎస్ఓ చైతన్య ప్రవంతి, డీటీపీ, సీఆర్‌పీలు పాల్గొన్నారు.



ఐఎఫ్‌ఎల్ స్క్రీన్ పరిశీలిస్తు బోధిస్తున్న ఎస్ఎస్ఏ ఏపీసీ వేణుగోపాల్

**వాహనాల తనిఖీ**

నందవరం : ముగతి సర్కిల్‌లో ఎమ్మిగనూరు రూరల్ సీఐ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు సీఐ వివరించారు.